# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work
## 2021 -2022

TOPIC:Mana Devalayalu(Our Temples)

Scanned with OKEN Scanner

## Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar

# Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second / third year students - **TOPIC:Mana Devalayalu(Our Temples)**

The advice of the supervisor, completed and submitted as per instructions.

| S.No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 20033006405531 | M.Navaneetha | B.com CA T/M II nd | Nav |
| 2 | 20033006405532 | N.Kumar | ,, | [illegible] |
| 3 | 20033006405533 | N.Mohan Reddy | ,, | Mohan |
| 4 | 20033006405535 | S.Ravichandrika | ,, | Ravichandrika |
| 5 | 20033006405538 | Shiva Rani | ,, | Shiva |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team

Supervisors
(Srinu)

Head of the Department

Principal

PRINCIPAL
Dr.B.R.R. Government Degree College
Jadcherla

Scanned with OKEN Scanner

**7. Name of the project:-**

**Mana Devalayalu (Our Temples)**
**No of students Participated:5**

**Need of the Project:-**

Through this project we will learn about the architecture of the temples around us, the biographies of the designers of the temples and the history of our village. Through this we can believe in ourselves.

**Project aims and objectives:-**

Getting to know our hometown Many things in the village are perceived as ancient To know the reasons for the emergence of temples To know about the symmetry of architectural structure of temples To develop awareness about the socio-political economic conditions prevailing in the village Doing our part for the development of the village.

**Project outcome:-**
Learned about the past glory of our town. We got to know about the structures of the temples in the village and their former glories.

Scanned with OKEN Scanner

# ప్రాచీన దేవాలయం అలంపూర్ జోగులాంబ

తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ మండలానికి చెందిన గ్రామం.

అలంపూర్, తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ మండలానికి చెందిన గ్రామం. ఇది సమీప పట్టణమైన కర్నూలు నుండి 25 కి.మీ. దూరంలో ఉంది.

## :- పేరు :-

**ఇతర పేర్లు:-** దక్షిణ కాశీ
హలంపురం
హటంపురం

**ప్రధాన పేరు:-** అలంపురం

## :- ప్రదేశం :-

**దేశం:-** భారతదేశం

**రాష్ట్రం:-** తెలంగాణ

**జిల్లా:-** జోగులాంబ గద్వాల

**ప్రదేశం:-** అలంపూర్

Scanned with OKEN Scanner

# ఆలయ వివరాలు:-

ప్రధాన దైవం:- శివుడు

ముఖ్య ఉత్సవాలు:- శివరాత్రి

## నిర్మాణ శైలి, సంస్కృతి

దేవాలయాలు మొత్తం సంఖ్య:- 9

## ఇతిహాసం

నిర్మాణ తేదీ:- సా.శ 702

సృష్టికర్త:- బాదామి చాళుక్యులు

తెలంగాణ ప్రభుత్వం చేసిన పురపాలక సవరణ బిల్లులో భాగంగా 2018, ఆగస్టు 2న అలంపూర్ పురపాలక సంఘంగా ఏర్పడింది.

## చరిత్ర:-

11,12 శతాబ్దాల నాటికే అలంపూర్ ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా, సాంస్కృతిక కేంద్రంగా పేరొందింది. కర్ణాటక ప్రాంతానికి చేరువ చెందింది. ఉభయ నానాదేశ వర్తక కేంద్రం పట్టణంతో నెలకొన్నట్లు అలంపూర్లో దొరికిన శాసనాల్లో ఒకటి చెప్తోంది.

## విశేషాలు, చారిత్రక, పర్యాటక ప్రదేశాలు:-

ఇది ఒక చారిత్రక ప్రాధాన్యం గల ప్రదేశం. ఇక్కడ ఏడవ శతాబ్దానికి

చెందిన యోగిని నవబ్రహ్మ ఆలయం ఉంది. భారతదేశంలోని 18 శక్తిపీఠాలలో ఇది ఒకటి. ఇది హైదరాబాదు నకు సుమారుగా రెండు వందల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది శ్రీశైలానికి పశ్చిమ ద్వారంగా భావించబడింది. తుంగభద్ర, కృష్ణా నదులు అలంపూర్ కు దగ్గరలో కలుస్తాయి. ఇక్కడి తొమ్మిది నవ బ్రహ్మ దేవాలయములు కూడా శివాలయాలే.

అలంపురం సమీపంలో కృష్ణ, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశీగా అభివర్ణిస్తూ ఉంటారు. అలనాటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలుకు 27 కిలో మీటర్ల దూరంలో ఉంది. మహబూబ్‌నగర్‌కి 90 కిలో మీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామి చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపూర్ చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపూర్ పూర్వం హలంపురంగానూ, హటంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది.

Scanned with OKEN Scanner

జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి.

## దేవాలయాలు:-

* **నవబ్రహ్మ ఆలయాలు:-** నవబ్రహ్మ దేవాలయములు బాదామి చాళుక్యులు నిర్మించారు. వీరు సుమారుగా ఆరవ శతాబ్ద మధ్య కాలం నుండి రెండువందల సంవత్సరములు పాలించారు. ఈ బాదామి చాళుక్యులు ఆ కర్ణాటక, తెలంగాణ లలో చాలా దేవాలయములు నిర్మించారు. ఇక్కడి కొన్ని శిల్పాలను దగ్గరలోని ఆలంపూర్ మ్యూజియంలో ఉంచారు. తారక బ్రహ్మ, స్వర్గ బ్రహ్మ, పద్మ ఆ బ్రహ్మ, బాల బ్రహ్మ, గ గరుడ బ్రహ్మ, కుమార బ్రహ్మ, అర్క బ్రహ్మ, వీర బ్రహ్మ, విశ్వ బ్రహ్మ అనునవి ఆ తొమ్మిది దేవాలయములు ఇవి అన్నీ కూడా తుంగభద్రానది ఒడ్డున ఉన్నాయి. వీటిలో బాలా బ్రహ్మేశ్వరాలయం పెద్దది, ఇక్కడి శాసనాల ఆధారంగా దీనిని క్రీస్తు శకం 702 కాలం నాటిదిగా నిర్ణయించారు. ఇక్కడ శివ రాత్రి పండుగను ఘనంగా చేస్తారు.

* తారక బ్రహ్మ దేవాలయం - ఈ ఆలయం పాక్షికంగా శిథిలాలలో ఉంది. దీని గర్భగుడిలో ఎటువంటి విగ్రహం కూడా లేదు! దీనియందు ఆరు, ఏడవ శతాబ్దాలకు చెందిన ఆ తెలుగు శాసనాలు ఉన్నాయి.

Scanned with OKEN Scanner